జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 16 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 6

## ముక్కోటి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలి



- భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాచలం టౌన్, డిసెంబర్15 (ప్రజాజ్యోతి):** డిసెంబర్ 29, 30 తేదీలలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామీ వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం నకు సంబంధించిన ఏర్పాట్లు అధికారులందరి సహకారముతో అప్పగించిన విధులను సకాలంలో పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.సోమవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో

మిగతా 2 లో...

## తుది విడత పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 15, ప్రజాజ్యోతి:** జిల్లాలో తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జూలూరుపాడు, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, ఇల్లందు, అల్లపల్లి, గుండాల, టేకులపల్లి మండలాల్లో ఎన్నికలు పూర్తిస్థాయిలో, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జనరల్ అబ్జర్వర్ సర్వేశ్వర్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బందితో టెలీకాన్ఫరెన్స్ ద్వారా

మిగతా 2 లో...

- పాండురంగాపురం రైతు వేదికలో దొంగతనం ఎలా జరిగింది.....
- తాళాలు... తలుపులు... పగలేదు.
- తాళాలు మాత్రం ఏఈఓ దగ్గరే ఉన్నాయి.....
- ఏఈఓ రైతుల పట్ల బాధ్యతారాహిత్యంగా పనిచేస్తుందా.....
- రైతు వేదికలో వస్తువులు ఎవరు అపహరించారు...
- అంతా ఏఈఓ కి తెలిసే జరుగుతుందా.....
- ఇష్టారాజ్యంగా ఏఈఓ....
- మాయమైన వస్తువులు.....తిరిగి వచ్చేనా.....




2 లో..

## దొంగ ఎవరు..?

ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన రైతు నివేదికలో జరిగినటువంటి దొంగతనపై నోరు మెదపని అగ్రికల్చరల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.తాళాలు పగల్లేదు డోరు ఇరగలేదు,ఆయన దొంగతనం ఎలా జరిగింది.తాళాలు మాత్రం ఏఈఓ దగ్గరే ఉన్నాయి.సెలవు అడిగిన మరుసటి రోజే రైతు వేదికలో వస్తువుల దొంగతనం జరగడం ఆశ్చర్యమైన విషయం. వరస దొంగతనాలపై మౌనవ్రతం చేస్తున్న ఏఈఓ, నిధులకు హాజరవకపోవడం పలు అనుమానాలను కలిగిస్తున్నాయి.

● పాల్వంచ టౌన్, ప్రజాజ్యోతి

## ఐఈడి పేలి ఇద్దరు జవాన్లకు గాయాలు



2 లో...

## పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా విద్యార్థులను సిద్ధం చేయాలి

### భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్



2 లో...

## ఆటోడ్రైవర్ కుమారుడి నుంచి జాతీయ శాస్త్రవేత్తగా ఎదిగిన యువ ప్రతిభ

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గర్వకారణంగా డా. కృష్ణ వంశీ గండూరి.

6 లో...



# పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా విద్యార్థులను సిద్ధం చేయాలి

### భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్

**భద్రాచలం, డిసెంబర్ 15,ప్రజాజ్యోతి :** గిరిజన విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్ష లకు సిద్ధమయ్యేలా సంబంధిత ప్రిన్సిపాళ్లు, లెక్చరర్లు చొరవ చూపాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. సోమవారం తన చాంబర్‌లో సోమవారం నాడు తన చాంబర్లో ఖమ్మం గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులకు గ్రూప్స్, మెయిన్స్ సంబంధించిన కోచింగ్ పుస్తకాలను కొనుగోలు చేయడానికి రూ.45 వేల చెక్కును అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల ఖమ్మంలోని గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలను సందర్శించినప్పుడు కళాశాల విద్యార్థులు నీట్, ఐఐటీ–జీఈఈ మెయిన్స్, క్లాట్, హోటల్ మేనేజ్‌మెంటు ప్రవేశ పరీక్షలతో సహా వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి రిఫరెన్స్ పుస్తకాల కోసం అభ్యర్థించారని అన్నారు. పోటీపరీక్షలకే కాకుండా, విద్యార్థులలో నైపుణ్యాలు, ప్రతిభా పాటవాలు, వివిధ రకాల పెయింటింగ్ చిత్రాలలో నైపుణ్యం తెచ్చుకునేలా అవగాహన కల్పించి క్రమశిక్షణతో కూడిన అధ్యయన పద్ధతులను అవలంబించేలా సంబంధిత లెక్చరర్లు వారిలో స్ఫూర్తి నింపుతూ ఉండాలని అలాగే కెరీర్ గైడెన్స్‌కు సంబంధించిన అంశాలు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను పిలిపించి వారి చేత విద్యార్థులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకోవాలని, అలాగే విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు విద్యార్థులు వారి విద్యా మరియు కెరీర్ లక్ష్యాలలో రాణించడానికి అవసరమైన మద్దతును ప్రిన్సిపాల్ లెక్చరర్లు అందిస్తున్నందున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రజిని తదితరులు పాల్గొన్నారు.

# ఐఈడి పేలి ఇద్దరు జవాన్లకు గాయాలు

**చర్ల, డిసెంబర్ 15:(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్ పర్సేఘర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ సందర్భంగా జరిగిన ఐఈడి పేలుడులో ఇద్దరు సైనికులు గాయపడ్డారు. నివేదికల ప్రకారం డి ఆర్ జి , స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్ టి ఎఫ్ ) కోబ్రా ఫోర్స్ సంయుక్త బృందం పిల్లూర్–కండ్లపర్తి ప్రాంతంలో శోధన ఆపరేషన్ కోసం బయలుదేరింది.ఆపరేషన్ సమయంలో ఐ ఈ డి పేలుడు సంభవించి ఇద్దరు కోబ్రా సైనికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడిన సైనికులకు ప్రథమ చికిత్స అందించి, తదుపరి చికిత్స కోసం రాయ్ పూర్ కు తరలించారు. ఇద్దరు సైనికులు ప్రమాదం నుంచి బయటపడ్డారని వారి పరిస్థితి నిలకడగా ఉందని పోలీసు అధికారులు తెలిపారు. ఈ సంఘటన తర్వాత భద్రతా దళాలు మొత్తం ఆ ప్రాంతంలో శోధన కార్యకలాపాలను ముమ్మరం చేశాయి.

# దొంగ ఎవరు.......?

**పాల్వంచ(టౌన్)డిసెంబర్ 14(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన రైతు నివేదికలో జరిగినటువంటి దొంగతనపై నోరు మెదపని అగ్రికల్చరల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.తాళాలు పగల్లేదు డోరు ఇరగలేదు,ఆయన దొంగతనం ఎలా జరిగింది.తాళాలు మాత్రం ఏఈఓ దగ్గరే ఉన్నాయి.సెలవు అడిగిన మరుసటి రోజే రైతు వేదికలో వస్తువుల దొంగతనం జరగడం ఆశ్చర్యమైన విషయం. వరస దొంగతనాలపై మౌనవ్రతం చేస్తున్న ఏఈఓ, నిధులకు హాజరవకపోవడం పలు అనుమానాలను కలిగిస్తున్నాయి.



**ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టుకోలేడు.**

పాల్వంచ మండల పరిధిలోని పాండురంగపురం గ్రామపంచాయతీలో ఉన్నటువంటి రైతు నివేదికలోని 250000/– విలువ గలిగిన వస్తువులను అపహారించిన దొంగలు.అపహారించింది దొంగలానేనా లెక అధికారుల,ఈ వరుస దొంగ తనలతో అగ్రికల్చర్ ఈస్యూటివ్ ఆఫిసర్ నిధులుకు హాజరు అవకపోవడం,రాష్టంలో ఎలక్షన్ కోడ్ ఉండగా,మరోపక్క వరస వస్తువుల దొంగతనాలతో కలకలం రేపుతున్న రైతు నివేదిక.వరి ధాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద అదేవిందగా పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అవస్థ పడుతున్న రైతులు.అసలే గిట్టుబాటు ధర లేదు,దీని రైతులపై పెను భారంగా మారింది.మరోపక్క మహిళ అగ్రికల్చర్ ఆఫీసర్ నిధులకు హాజరు అవకపోగా.రైతులకు అండగా ఉండాల్సిన అగ్రికల్చర్ ఈస్యూటివ్ ఆఫీసర్ (ఏఈవో) వస్తువుల అపహారణాలకు పాల్పడుతున్నారా అనే పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్న గ్రామస్థులు. రైతు నివేదిక సాక్షిగా దొంగతనం జరిగిన పట్టింపు లేదా,ఆ మహిళ అగ్రికల్చర్ ఆఫీసర్ పై చర్యలు మాత్రం సూన్యం.రైతు నివేదిక లోని వస్తువుల అపహారణపై జిల్లా స్థాయి అధికారులు సైతం మౌనం.ఈ రైతు నివేదికలో రెండుసార్లు వస్తువులు అపహరణ జరిగింది.ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే మొదటి దొంగతనంలో సబ్ హుఫర్ సౌండ్ స్పీకర్,ఇంవేటర్,వస్తువులు వెలుగులోకే రాలేదు.రెండో దొంగతనం 64 ఇంచ్ టీవీ మొత్తంగా 250000/– రూపాయలు కోళ్లగొట్టిన అధికారి, అయినా చీమ చిట్టీకు మనట్టుగా లేదు.అధికారులు గ్రామస్తులు సైతం కలిసి 64 ఇంచ్ టీవీ దొంగతనం జరగిన వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వగారంగలోకి దిగిన పోలీసులు విచారణ లో వెలుగుకి వచ్చిన ఆశ్చర్యపోయే విషయాలు.

# తుది విడత పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఈ మేరకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి, రెండవ విడత పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. గత విడతల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని తుది విడతలో ఎటువంటి లోపాలకు తావు లేకుండా ఖచ్చితమైన ప్రణాళికతో ఎన్నికలు నిర్వహించాలని స్పష్టం చేశారు. నేడు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి పంపిణీ జరగనున్న నేపథ్యంలో జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అల్లపల్లి మండలానికి మండల ప్రజా పరిషత్ కార్యాలయం, గుండాల మండలానికి టిటిడబ్ల్యుఆర్ జేసీ బాలుర పాఠశాల, జూలూరుపాడు మండలానికి జెడ్పి హెచ్ఎస్, లక్ష్మీదేవిపల్లి మండలానికి ప్రశాంత్ నగర్ జీపీ పరిధిలోని శ్రీరామ చంద్ర డిగ్రీ కాలేజ్ వద్ద, సుజాతనగర్ మండలానికి జిల్లా పరిషత్ హై స్కూల్, సుజాతనగర్ వద్ద, టేకులపల్లి మండలానికి గోల్యా తండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ హైస్కూల్, టేకులపల్లి వద్ద, అలాగే ఎల్లందు మండలానికి ఎస్ సీసీఎల్ హై స్కూల్, ఎల్లందు వద్ద డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా నేడు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఓటర్ రిజిస్టర్లు, ఎన్నికల స్టేషనరీ తదితర సామాగ్రిని ఎన్నికల సిబ్బందికి క్రమబద్ధంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. సామాగ్రి తరలింపుకు అవసరమైన వాహనాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి, ఎటువంటి ఆలస్యం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఏర్పడకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ రిజిస్టర్ ను కచ్చితంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఓటరును రిజిస్టర్ తో సరిపోల్చి ధృవీకరించిన అనంతరమే ఓటు వేయడానికి అనుమతించాలని, దొంగ ఓట్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ను తప్పనిసరిగా అమలు చేసి, వీడియో కెమెరాల ద్వారా బ్యాలెట్ బాక్సులను నిరంతరం పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ లను కౌంటింగ్ కేంద్రాలకు తరలించేందుకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధంగా ఉంచి, నిర్ణీత రూట్ మ్యాప్ ప్రకారం సురక్షితంగా తరలించాలని ఆదేశించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ పేపర్లను స్ట్రాంగ్ రూమ్లో మాత్రమే భద్రపరచాలని, ఎటువంటి నిర్లక్ష్యం వ్యవహరించిన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, రెండు వేలకు పైగా ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని మోహరించాలని సూచించారు. కౌంటింగ్ హాళ్లలో అవసరమైనన్ని టేబుళ్లు ఏర్పాటు చేసి, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖలకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ముక్కోటి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణపై డివిజన్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశంలో సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ తో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమావేశంలో వివిధ శాఖల అధికారులకు నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ముక్కోటి మహోత్సవ పర్యవేక్షణ, బందోబస్తు ఏర్పాట్లు రెవెన్యూ, పోలీస్ శాఖ సమన్వయంతో చేయడం జరుగుతుందని, లాడ్జి, హోటల్ యజమానులతో సమావేశం నిర్వహించి ధరలు నిర్ణయించామని అన్నారు. ఆలయ పరిసరాల్లో సీసీటీవీలు ఏర్పాటుకు సంబంధించిన పనులు ప్రారంభించాలని, భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి ధృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అధికారులను అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భద్రాచలం పట్టణంలో మరియు పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల నిర్వాణ ఎంపీడీవో తాసిల్దార్ చూసుకోవాలని, దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టే విధంగా సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి సెక్టార్ కు ఏర్పాట్ల పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని అన్నారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా అయ్యే విధంగా డిఇడబ్ల్యుఎస్, పబ్లిక్ హెల్త్ శాఖ వారు చూసుకోవాలని, భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను, ఎవరైనా భక్తులు తప్పిపోతే తెలియజేసే విధంగా సమాచార కేంద్రాలు



ఏర్పాటు చేయాలని ఐ ఎన్ డి పి ఆర్ శాఖ వారికి ఆదేశించారు. ఆర్టీసీ తరఫున వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు సరిపడా బస్సులు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ తరఫున పర్ణశాల మరియు భద్రాచలంలో మొబైల్ టీమ్లు పర్యవేక్షణతో పాటు అంబులెన్సులు ఏరియా ఆసుపత్రిలో పది బెడ్లు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని డి ఎం హెచ్ ఓ కు ఆదేశించారు. భక్తుల వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. తెప్పోత్సవం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలతో పాటు, భద్రాచలం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుచుటకుగాను గత సంవత్సరం ఏర్పాట్లు చేసిన మాదిరిగానే భద్రాచలం ప్రాముఖ్యత తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు మరియు గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా స్టాల్స్ ఏర్పాటు అలాగే ఏరు ఫెస్టివల్ కు సంబంధించిన పనులు రేపటి నుండి ప్రారంభించాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉన్నందున ఘనంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. భద్రాచలం యొక్క ప్రాముఖ్యతను తెలిపే విధంగా ఇప్పటికే గోడ పత్రికలను పంపిణీ చేయడం జరిగిందని, దానికి అనుగుణంగా భక్తులు అధిక సంఖ్యలో రావచ్చని, భద్రాచలాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి పరుచుటకు గాను గిరిజన మ్యూజియం మరియు దుమ్ముగూడెం లోని బొజ్జగుప్ప గ్రామాన్ని పర్యాటకులు సందర్శించి గిరిజనుల యొక్క సాంప్రదాయం కట్టడాలు, పర్యాటకులు ఆహ్లాదకరంగా గడపడానికి వివిధ రకాల సాంప్రదాయమైన ఇండ్లు, అదేవిధంగా అదేవిధంగా గోదావరిలో పుట్టి ప్రయాణం చేయడానికి సంబంధిత ఈతగాళ్లకు డిసెంబర్ 22, 23 తేదీలలో ప్రత్యేక శిక్షణ అందించాలని, తెప్పోత్సవ మహోత్సవం తిలకించడానికి వచ్చే భక్తులకు కానీ, ప్రజలకు కానీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఘనంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈవో శ్రవణ్ కుమార్, ఎస్ ఎస్ ఆర్ డి ఈ ఈ రవీంద్రనాథ్, ఇరిగేషన్ ఏఈ శ్యామ్, ఏడీఎం హెచ్ ఓ సైదులు, విద్యుత్ శాఖ డీఈ జీవన్ కుమార్, ఆర్ అండ్ బి డి సతీష్, మధ్య శాఖ అధికారి ఇంతియాజ్ అహ్మద్ ఖాన్,వివిధ శాఖల డివిజన్ అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం

- కొత్వాల శ్రీనివాసరావు



**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 15(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలే ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాయని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తెలిపారు.సోమవారం పాల్వంచ పట్టణంలోని అయ్యప్ప నగర్‌లో ఉన్న మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తలు, సర్పంచ్ ఎన్నికల ఇంచార్జ్‌లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మండల పరిధిలోని 17 గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు ఘన విజయం సాధించడం గర్వకారణం అని అన్నారు.విజయం సాధించిన సర్పంచ్‌లకు అభినందనలు తెలిపారు.కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. గెలిచిన సర్పంచ్‌లు ప్రజల మధ్య ఉంటూ గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు.రాబోయే ఎంపీటీసీ,జెడ్పీటీసీ,సహకార సంఘాల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, ఎల్డీఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి,డిష్ నాగేశ్వరరావు, సందు ప్రభాకర్, ఇజ్జగాని రవిగౌడ్, ధర్మసోత్ ఉపేందర్ నాయక్,వాసుమల్ల సుందర్రావు,సాంబయ్య, పి.వెంకటేశ్వర్లు,బాషబోయిన అశోక్,బండి నాగరాజు, అప్పారావు,షేక్ భాషా,షఫీ, కొత్తపల్లి రవి,సోమయ్య,ఏర్పుల జోషి తదితరులు పాల్గొన్నారు.

## గొత్తి కోయ చిన్నారులకు చలికోట్లు పంపిణీ



**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 15(ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ మండలం ఉల్వనూరు గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దకలస గొత్తి కోయ గూడెంలో సోమవారం 20 మంది చిన్నారులకు చలికోట్లు (స్వెటర్లు) పంపిణీ చేశారు.ఉల్వనూరు గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ బర్ల లక్ష్మణరావు,పాల్వంచ పట్టణానికి చెందిన కేటీపీయస్ ఉద్యోగి రామకృష్ణారెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల రోజులుగా చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో నిరుపేద గొత్తి కోయ చిన్నారులను చలి నుంచి రక్షించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ బర్ల లక్ష్మణరావు మాట్లాడుతూ,నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. చిన్నారులకు చలికోట్లు అందజేయడం ద్వారా వారి బాధను కొంతైనా తగ్గించగలిగినందుకు సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బేతం రవి,బేతం ప్రభాకర్‌తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాయం లలితను గెలిపించండి



**ఇల్లందు, డిసెంబర్ 15, ప్రజాజ్యోతి:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇంద్రనగర్ పంచాయతీ సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి పాయం లలిత, వార్డు సభ్యులను గెలిపించాలని కోరుతూ సోమవారం మాజీ వైస్ ఎంపీపీ మండల రాము ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గిరిజన తండాలు గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, ప్రభుత్వం వాటికి నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షలకు పెంపు, రైతుల రైతుల పంటకు గిట్టుబాటు ధరలు, సన్న వడ్లకు బోనస్ తో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. ముఖ్యంగా పంచాయతీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా అత్యధిక గ్రామపంచాయతీలను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి భాస శ్రీనివాస్, నాయకులు మడుగు వెంకటలక్ష్మి, గాలిపల్లి స్వరూప, కాకటి భార్గవ్, బండి ఆనంద్, మండల శ్రీనివాస్, దండుగుల శివ, ఉల్లింగ సతీష్, సందుపట్ల రా జేందర్, ఇమామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మోగిన పంచాయతీ ఎన్నికల నగారా

- టేకులపల్లి మండలంలో 36 పంచాయతీలు
- 312 వార్డులు
- మూడవ విడతలో టేకులపల్లి మండలం ఎన్నికలు

**టేకులపల్లి,డిసెంబ ర్15,ప్రజాజ్యోతి:** ఎన్నాళ్ళనించో ఎదురు చూస్తున్న పంచాయతీ ఎన్నికలకు రంగ సిద్ధమైంది. మంగళవారం ఎలక్షన్ కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. టేకులపల్లి మండల పరిధిలో 36 గ్రామపంచాయతీలు,312 వార్డులు,పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహిస్తున్నారు.వచ్చేనెల 11వ తేదీన మొదటి దశ 14వ తేదీన రెండో దశ 17వ తేదీ మూడో దశ ఎన్నికలు జరుగుతాయి.మూడో దశలో టేకులపల్లి మండలం ఎన్నికలు నిర్వహించనున్నారు. మూడో దశ పోలింగ్ నిమిత్తం వచ్చేనెల 3వతేదీ నుండి నామినేషన్లు స్వీకరిస్తారు.పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తారు. అదేరోజు ఫలితాలు ప్రకటిస్తారు. మండలంలోని ఓట్లు 42068, పురుషులు – 20677,మహిళలు – 21391లు వున్నారు.

## ప్రవేట్ ఎలక్ట్రిషన్ సర్పంచ్ గా రామ్ లక్షణ్ ఎన్నిక



**చంద్రుగొండ,డిసెంబర్ 15, ప్రజాజ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం సీతాయి గూడెం గ్రామ పంచాయతీ సర్పంచిగా సిపిఐ పార్టీ నుంచి పిట్టల రామ్ లక్ష్మణ్ ఎన్నికయ్యారు.వృత్తిరీత్యా ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ సర్పంచ్ గా గెలిచారు. యువకుడు సామాన్య కుటుంబం నుంచి వచ్చి ప్రజలకు సేవ చేసే దృక్పథంతో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని సంకల్పంతో ఎన్నికల నిలిచి గెలిచారు.ఈ సందర్భంగా మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ తరపు నా సాలువ తో ఘనంగా సత్కరించారు. బాలు గుర్తుపై గెలుపొందినందుకు బాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నజీర్.ట్రెజరర్ ఊటుకూరి కమలాకర్ రావు, గౌరవ సలహాదారు, సి ఐ టి యు మండల ప్రధాన కార్యదర్శి రామడుగువెంకటాచారి,గౌరవసలహాదారులుఆసిఫ్,నైముద్దీన్.హబీబ్ ,శంకర్, షఫీ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య చికిత్సల కోసం వసుధ ఆర్థిక చేయూత





**భద్రాచలం టౌన్, డిసెంబర్ 15(ప్రజాజ్యోతి)** అనారోగ్యంతో వైద్య చికిత్సలు పొందుతున్న వారికి వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూత అందజేసింది. బూర్గంపాడు మండలం గౌతమీపురం కు చెందిన హుస్సేన్ బి, భద్రాచలం కు చెందిన వెంకటేశ్వర్లు తమకు వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంతెన వెంకట రామరాజును సంప్రదించగా అయన సానుకూలంగా స్పందించిన ఆయన వారు ఇరువురికి ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజును కోరా రు. ఈ నేపథ్యంలో బూర్గంపాడు మండలం గౌతమి పురంకు చెందిన హుస్సేన్ బి కి పదివేల రూపాయలను,భద్రాచలంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య చేతుల మీదుగా అందజేశారు. అలాగే భద్రాచలం కు చెందిన వెంకటేశ్వర్లు కు వైద్య చికిత్స కోసం ఆయన సతీమణి నాగలక్ష్మి కి రూ 5000 భద్రాద్రి దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. రవీంద్రనాథ్ అందజేశారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 15, ప్రజా జ్యోతి** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన త్యాగశీలి రాష్ట్ర సాధకుడు పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి వర్తన సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్‌తోపాటు పలువురు వర్తక సంఘ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ నాయకులు చలవాది ప్రకాష్, మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం అందులో నుంచి మనం కూడా భాగస్వాములుగా ఉన్నామ నీ అందులో నుండి నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నామ నీ ఆయన త్యాగ ఫలితమే ఇరు రాష్ట్రాల ప్రజలు స్వతంత్ర హక్కులతో ప్రత్యేకమైన రాష్ట్రాలగా తెలుగు రాష్ట్రాల ప్రజలు ఫలితాలు అనుభవిస్తున్నామ నీ అన్నారు, పొట్టి శ్రీరాములు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, ఆర్యవైశ్య మహాసభ టౌన్ అధ్యక్షులు తాటికొండ సురేష్, ఆర్యవైశ్య మహాసభ టౌన్ సెక్రెటరీ ఉప్పల వెంకటేశ్వర్లు ,బచ్చు శ్రీనివాస్, వంకదార ఇందిరా రేపాక పద్మజ గుబ్బ దుర్గా కొప్పరపు వీరబాబు, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, చిల్లంచర్ల గిరిధర్, చుండూరు శ్రీనివాస్, పండ్ల కొట్టు వెంకన్న,ఆర్యవైశ్య పాల్వంచ టౌన్ సభ్యులు, నర్సింగ్ కుమార్, సార్, నెమలిపురి ఉపేందర్, పాల్గొన్నారు.

## ముగిసిన ప్రచారం ఓటర్ల మదిలో బ్యాలెట్

**గుండాల ప్రజా జ్యోతి. 15.** మూడో దశ గ్రామ పంచాయితీ ప్రచార పర్వం ముగియడం తో అంచనాలపై ఎవరికి వారే లెక్కల్లో మునిగిపోయారు ఓటర్ మదిలో నా గుర్తు ఉందో లేదో అన్న ఆందోళనలో అభ్యర్థులు పడ్డారు వారి మదిలో బ్యాలెట్ ఆ బ్యాలెట్ పై నా గుర్తు పై ఓటు పడేనా అన్న సందేహాలు మొదలయ్యాయిఅభ్యర్థులు ప్రచారాన్ని ముగిసి ఓటర్ల మదిలో ఏముందో నాన్న ఆలోచనలు చేస్తూ గెలుపు ఓటములపై ఆలోచిస్తున్నారు గుండాల మండలంలో 11 గ్రామపంచాయతీల ఎన్నికలు ఉండగా రెండు గ్రామపంచాయతీలలో ఏకగ్రీవం చేసుకోగా 9 పంచాయతీలలో వివిధ పార్టీల అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని ముమ్మరంగా చేశారు ప్రచారం ముగియడంతో 17న జరిగే గ్రామ పోరులో బ్యాలెట్ పై ఎవరి తలరాతలు ఏ విధంగా ఉంటాయో వేచి చూడాల్సిందే

## సీపీఎం, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి



**ఆళ్ళపల్లి.డిసెంబర్15.ప్రజా జ్యోతి** మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఆళ్ళపల్లి మండలంలో పోటీ చేస్తున్న సీపీఎం, బీఆర్ఎస్ బలపరుస్తున్న సర్పంచ్, వార్డు అభ్యర్థులను గెలిపించాలని భద్రాద్రి కొత్తగూడెం సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన ఆళ్ళపల్లి, మర్కోడు, నడిమిగూడెం గ్రామ పంచాయితీలలో సీపీఎం, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఎం బీఆర్ఎస్ పార్టీల ఉమ్మడి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆళ్ళపల్లి గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి పూనెం నగ్మా, సీపీఎం పార్టీ 9వ వార్డ్ అభ్యర్థి మహమ్మద్ ఫయీమ్, సీపీఎం పార్టీ బలపరుస్తున్న బీఆర్ఎస్ 1వ వార్డు అభ్యర్థి చింటు, 7వ వార్డు అభ్యర్థి సయ్యద్ ఆరిఫ్, 3వ వార్డు అభ్యర్థి పూనెం వెంకటేష్, 6వ వార్డు అభ్యర్థి కరకపల్లి శ్రీ చందిన, 4వ వార్డు అభ్యర్థి ఈసం సాంబశివరావు, నడిమిగూడెం పంచాయతీలో 6వ వార్డు అభ్యర్థి బొమ్మల కనకరాజు, మర్కోడు సర్పంచ్ అభ్యర్థి పాయం సత్యవతి లను ఆదరించి, గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీల, వార్డుల అభివృద్ధి కోసం సీపీఎం, బీఆర్ఎస్ పార్టీలు అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తాయని, ఈ పోరాటాల ప్రతినిధులను గెలిపించడం ద్వారా సమస్యల పరిష్కారం కోసం పంచాయతీ పాలకవర్గాల్లో ప్రజల గొంతుకై వినిపించడం కోసం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎన్నికలలో గెలిచిన ఓడిన సీపీఎం, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యల పోరాటంలో ముందు నిలబడతారని ఆయన స్పష్టం చేశారు. కానీ, ప్రజల చేత ఎన్నుకోబడే ఎన్నికలలో ప్రజలే పోరాటం చేస్తున్న వారిని గెలిపించడం వారి బాధ్యతగా భావించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, జిల్లా నాయకులు జలాల్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎస్.కె.బాబా, సీపీఎం పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మలు కనకరాజు, సీపీఎం నాయకుడు రామకృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ మండల నాయకులు సయ్యద్ హఫీజ్, ఎండీ.ఖయ్యూం, నరెడ్ల ప్రవీణ్, కండె వెంకన్న, బొమ్మెర బాబురావు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ను సందర్శించిన గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఏ ఈ టి. మధుకర్



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 15, ప్రజా జ్యోతి** పాల్వంచ మండలంలోని కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ను గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. మధుకర్ సోమవారం సందర్శించారు, ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో ,హాస్టల్ లో ఉన్న సివిల్ వర్క్ సమస్యల పై ప్రతిపాదనల కోసం చర్చించారు. అప్రోచ్ రోడ్డు నిర్మాణం,ప్రహరీ గోడ,బాత్రూమ్, లెట్రిన్, గేట్ తదితర విషయాల పై సమగ్రంగా చర్చించారు. ఉన్నత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.మధుకర్ హామీ ఇచ్చారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో కాసేపు మాట్లాడారు, 100% ఫలితాలకు కృషి చేయాలని ఉపాధ్యాయుల కు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయలు యన్.చందు,ఉపాధ్యాయులు సపావట్ బాలు, పి డి. బాల సుబ్రమణ్యం,స్వరూప రాణి,ఇంగ్లీష్ బాలు,కోటేశ్వర రావు,రాంధాన్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బికోజిని గెలిపించండి అభివృద్ధికి పట్టం కట్టండి : ఎమ్మెల్యే పాయం





**గుండాల ప్రజా జ్యోతి. 15.** గుండాల గ్రామపంచాయతీ అభ్యర్థి బీకోజి (అజయ్) ను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి బలపరిచిన సిపిఐ లతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం గుండాల సెంటర్లో ఏర్పాటుచేసిన సభలో మాట్లాడారు గుండాల గ్రామపంచాయతీలో కాంగ్రెస్ బలపరిచిన బి కోజిని గెలిపిస్తే మండల కేంద్రం లోని సమస్యలను పరిష్కరిస్తానని బికోజిని గెలిపించి నాకు ఇవ్వండి అభివృద్ధి అంటే ఏందో నేను చూపిస్తా రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉంది నియోజకవర్గంలో నేనున్నాను పంచాయతీలో సర్పంచ్ కాంగ్రెస్ ఉంటే అభివృద్ధి మరింత దగ్గరవుతుందని ప్రజలు బికోజిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు గుండాల మండల కేంద్రానికి మణుగూరు నుం డి గుండాల బస్సు ఇల్లందు నుండి చెట్టుపల్లి వయా గుండాల బస్సు తను ఏనాడు నుండి నడిపిస్తున్నానని మండలంలో అనేక సీసీ రోడ్లు నిర్మించామని గుండాల పంచాయతీలు సైతం అనేక సీసీ రోడ్లను రెండు సంవత్సరాల కాలంలో మంజూరు చేశామని వేల కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మా ణం చేశామని ఈపంచాయతీలో కాం గ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందన్నారు గుండాల సర్పంచ్ అ భ్యర్థి బీకోజి మాట్లాడుతూ కొంతమంది తనపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదని నా గెలుపు ఆపలేకనే నాపై ఆరోపణలు చేస్తున్నారని వ్యక్తిగత ఆరోపణలు మానుకోవాలన్నారు బికోజి ఈ పంచాయతీ ప్రజలకు సుపరిచితుడని తన కుటుంబం ఏంటో ఈ ప్రాంత ప్రజలకు తెలుసని తనను గెలిపించుకోవడానికి ప్రజలు ముందుకు వస్తున్న తీరును చూసే వ్యక్తిగత విమర్శలకు పూనుకున్నారని ఆయన అన్నారు ఆ పార్టీ నాయకులు ఖదీర్ మాట్లాడుతూ మండలం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ వల్లనే జరుగుతుందని భయం అంటే అభివృద్ధి అంటే పాయమని ఆయన అన్నారు గత 30 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ సమస్యలు సమస్యలుగానే ఉన్నాయని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందని బికోజిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పొంబోయిన ముత్తయ్య కొడెం ముత్యమాచారి ధారా అశోక్ ఒకే బుచ్చయ్య వాంకులోత్ రమేష్ అబ్దుల్ నవి కాసిం చంద్రశేఖర్వివిధ గ్రామపంచాయతీల అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన ఆస్పత్రిలో 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు





**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 15 – ప్రజాజ్యోతి:** సింగరేణి కార్పొరేట్ ప్రధాన ఆసుపత్రిలో నందు 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు – 2025 సందర్భంగా ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ఉద్యోగుల్లో భద్రతా అవగాహన, ఆరోగ్య అప్రమత్తత మరియు ప్రమాదాల నివారణ పట్ల బాధ్యతాభావాన్ని మరింత బలోపేతం చేయడం కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా డిప్యూటీ సీఎంఓ పి. రమేష్ బాబు కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భద్రత అనేది కేవలం నిబంధన మాత్రమే కాకుండా జీవన విధానంగా మారాలని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి పని ప్రదేశంలో భద్రతా నియమాలను కఠినంగా పాటించడంతో పాటు, హెల్మెట్ తదితర భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన ఉద్యోగులే సంస్థకు అతి పెద్ద బలమని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమం అనంతరం తనిఖీ బృందం ద్వారా సింగరేణి ప్రధాన హాస్పిటల్ ను సమగ్రంగా తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, శుభ్రతా నిర్వహణ మరియు భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. మెయిన్ హాస్పిటల్ నందు ఇన్స్పెక్షన్ నిర్వహించారు మరియు రికార్డ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. తర్వాత డాక్టర్లు మరియు సిబ్బందికి అవగాహనా కార్యక్రమం కూడా కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు. కమిటీ సభ్యులు డిజిఎం పి. హరిశంకర్ రావు, మణుగూరు ఏరియా హాస్పిటల్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శేషగిరి రావు, ఏ సి ఎం ఓ (అడ్మిన్) డా. ఉష తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ వెంగళరావు కాలనీలో వ్యక్తి ఆత్మహత్య

- భార్య హత్య చేసిందంటూ మృతిని బంధువులు ఆరోపిస్తూ బీసీ ఎం రోడ్డుపై మృతదేహంతో ధర్నా
- పోలీసులు సర్ది చెప్పడంతో ఆందోళన విరమణ





**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 15, ప్రజా జ్యోతి** పాల్వంచ పట్టణ పరిధిలోని వెంగళరావు కాలనీలో ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం వెలుగు చూసింది ,ఇందుకు సంబంధించిన వివరాలు మృతుని బంధువులు తెలిపిన ప్రకారం ఈ విధంగా ఉన్నాయి, వెంగళరావు కాలనీకి చెందిన ధారావత్ హరినాథ్(40) భార్య శృతి లయ వీరు ఇరువురు తరచూ ఇంట్లో ఘర్షణలు పడుతుండేవారు, మృతుడు హరినాథ్ గత కొంతకాలంగా మద్యానికి బానిస అయ్యాడు, హరినాథ్ భార్య శృతిలయ ములుగు మండలం వాజేడు లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు, ఇది ఇలా ఉండగా హరినాథ్ భార్య శృతిలయ లో గత కొంతకాలం నుండి తన ప్రవర్తనలో మార్పులు చోటు చేసుకోవడంతో మృతుడు హరినాథ్ మనస్థాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లుగా మొదట నిర్ధారించారు, హరినాథ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న బంధువులు ఆసుపత్రికి చేరుకున్న తర్వాత మృతుని శరీరంపై స్వల్పంగా గాయాలు ఉండటంతో వారికి హరినాథ్ మరణం పై అనుమానాలు వ్యక్తం చేస్తూ బి సి ఎం రోడ్డుపై మృతదేహంతో ధర్నా చేశారు, హరినాథ్ భార్య శృతిలయ నే తన భర్త హరినాథు నీ కొంతమంది వ్యక్తులతో కలిసి హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిందంటూ ఆరోపిస్తూ సుమారు గంటపాటు ధర్నా చేశారు, హరినాథ్ మృతునికి కారమైన శృతిలయను, హత్యకు కారకులైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని హరినాథ్ బంధువులు డిమాండ్ చేశారు, విషయం తెలుసుకున్న పాల్వంచ పట్టణ ఎస్ఐ సుమన్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ధర్నా చేస్తున్న హరినాథ్ బంధువుల కు సర్ది చెప్పి ఆందోళనను పిరమింప చేశారు, మృతునికి ఇద్దరు ఉన్నారు, మృతుని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల స్వర్ణోత్సవాల నిర్వహణకు ప్రణాళికా సమావేశం

- 2026 జనవరి 4న సర్వోత్సవ కార్యక్రమానికి తీర్మానం



**కొత్తగూడెం కలెక్టర్, డిసెంబర్ 15, ప్రజా జ్యోతి**కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల స్థాపించి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సోమవారం పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల ప్రాంగణంలో ప్రణాళికా సమావేశం నిర్వహించబడింది.1975 సంవత్సరంలో ప్రత్యేకంగా గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా, రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా ఆదర్శవంతమైన గురుకుల విద్యా విధానంతో, అద్భుతమైన అటవీ క్షేత్ర ప్రాంతమైన కిన్నెరసానిలో ఈ పాఠశాల స్థాపించబడింది. పేద, బడుగు, గిరిజన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే దూరదృష్టితో అప్పటి విద్యావేత్తలు ఈ విద్యా సంస్థను ప్రారంభించారు.ఈ గురుకుల పాఠశాల నుంచి ఇప్పటివరకు 40 బ్యాచ్‌ల టెన్త్ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణులై సమాజంలోకి అడుగుపెట్టారు. ఇక్కడ చదువుకున్న గిరిజన విద్యార్థులతో పాటు ఇతర వర్గాల విద్యార్థులు కూడా ఉపాధ్యాయులు, డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, పత్రికారంగ నిపుణులు, స్వయం ఉపాధి వ్యాపారవేత్తలు, వ్యవసాయ రంగంలో స్థిరపడిన రైతులుగా సమాజానికి విశేష సేవలందిస్తున్నారు. వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకొని సమాజ ప్రగతికి దోహదపడుతున్నారు.ఈ చారిత్రాత్మకమైన 50 ఏళ్ల ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ ర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ స్వర్ణోత్సవాలకు సుమారు 3000 మంది పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆహ్వానితులు పాల్గొంటారని అంచనా వేస్తూ ఏర్పాట్లపై చర్చించారు.2026 జనవరి 4వ తేదీ (ఆదివారం) స్వర్ణోత్సవాలను నిర్వహించేందుకు తీర్మానం చేయడంతో పాటు, కార్యక్రమాల నిర్వహణకు వేదికలు, ఏర్పాట్లపై పరిశీలన కూడా చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు, పనిచేసిన పూర్వ ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ స్వర్ణోత్సవాల్లో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్యాం కుమార్,కళాశాల ప్రిన్సిపాల్ జీ. రమేష్,సీనియర్ పూర్వ ఉపాధ్యాయులు ఎన్. చక్రవర్తి , ఎస్.కె. ఖాదర్ , రమేష్ రెడ్డి దారావత్ వెంకన్న,పూర్వ విద్యార్థులు రమేష్ రాథోడ్,పీక్ల. పడిగా సత్యనారాయణ,రవి రాథోడ్ శ్రీనివాస్,కత్తి శ్రీను, మాంజ్య. కృష్ణ గుగులోత్. రామకృష్ణ, పొడియం వెంకటేశ్వర్లు,రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రునికి ఆర్థిక సాయం



**చర్ల, డిసెంబర్ 15: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని సింగసముద్రం గ్రామం కీ చెందిన అంగడి రాజు కీ 2020 సంవత్సరంలో బైక్ ఎక్సిడెంట్ వలన తలకు , వెన్నుపూసకు బలమైన గాయం కావడం వలన మంచానికే పరిమి తం అయ్యాడు . భార్య కూలీపని చేస్తే కానీ పూటగడవని రోజుల మారింది . విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు మాతో కలిసి చదువుకున్న తమ మి త్రుడు రాజుకి మా వంతుగా ఒక చిన్నచిరు సహాయం అందించాలని అనే ఆలోచనతో (8–10 ) బ్యాచ్ గ్రూపులో పండ్స్ కోసం పోస్ట్ పెట్టి ఆ పోస్ట్ వల్ల 45 000/కలెక్షన్ చేసి అందులో నుంచి 10000/కిరాణా నిత్యావసర సరుకులు తీసుకుని మిగిలిన 35000/ వారి కుటుంబానికి ఫ్రెండ్స్ చేతుల మీదు గా సోమవారం సాయం చేయటం జరిగింది.తమ చిన్ననాటి మిత్రుని ఆరోగ్య పరిస్థితి బాగోలేదు అని పోస్ట్ పెట్టగానే మేమున్నాం అని ముందుకు వచ్చిన మ నతోటి మిత్రులకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలియచేస్తూ రాజుకి ప్రతి నెలా 2000/– రూపాయలు ఖర్చు అవుతుంది అని తెలుసుకుని ఆ మం దులు ప్రతినెలా మేము ఇస్తాము అంటూ ముందుకు వచ్చిన వేముల కృష్ణార్జున్ , తలుపుల సతీష్ కీ తోటి స్నేహితులు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసారు.

## సర్పంచ్ లను గెలిపిస్తేనే అభివృద్ధి చేస్తారా కాంగ్రెస్ మాయ మాటలు నమ్మొద్దు

- కోరం సీతారాములు.




**గుండాల. ప్రజా జ్యోతి 14** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ మేము అది చేస్తాం ఇది చేస్తామంటూ కాలయాపన చేస్తూ తిరిగి కమ్యూనిస్టులపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ కోరం సీతారాములు అన్నారు సోమవారం ఆయన పేరిట ప్రకటన విడుదల చేశారు. సర్పంచ్ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి చేస్తారా లేకుంటే చేయరా అంటూ ధోజమెత్తారు రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ రెండు సంవత్సరాలు పూర్తయిన గుండాల నుండి రంగాపురం రోడ్డు నేటికీ కాలేదని అభివృద్ధి చేయకుండా మాయమాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు తను సర్పంచ్ గా ఉన్నప్పుడు గుండాల సమస్యలపై పినపాక ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లకు అనేక సార్లు వినతి పత్రాలు ఇచ్చిన నేటికి సమస్య పరిష్కారం కాలేదని తిరిగి సర్పంచ్ని గెలిపించాలని తల్లిబోలి మాటలు చెబుతున్నారని దీన్ని ప్రజలు గమనించాలన్నారు ఇందిరమ్మ ఇల్లు ఒకటి కూడా పూర్తికాకుండా ఇందిరమ్మాయిలపై అనేక అక్రమాలు జరిగిన దానిపై స్పందించని ఎమ్మెల్యే ఇంకా అనేక ఇల్లు ఇస్తామని అనడం ప్రజలను మభ్యపెట్టడమేనని ఆయన అన్నారు రెండు సంవత్సరాలు పూర్తయిన మండలంలో అభివృద్ధి జరగలేదని ఆయన నోటితోనే చెప్పకనే చెప్పారని ప్రజలు గమనించాలన్నారు నిత్యం ప్రజా సమస్యలపై ఈ ప్రాంతం సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తున్న న్యూ డెమోక్రసీ వెంట ప్రజలు ఉన్నారని రేపు జరిగే పంచాయతీ ఎన్నికల్లో న్యూడెమోక్రసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని పాలకవర్గాలకు బుద్ధి చెప్పేలా ప్రజలు న్యూ డెమోక్రసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## పెద్దిరెడ్డిగూడెంలో వేముల నరేష్‌కు ప్రజల ఘన మద్దతు

- వార్డు సభ్యుడిగా గెలుపు , అనంతరం ఉప సర్పంచ్‌గా ఎంపిక
- కాంగ్రెస్ తరపున వెయ్యి మందితో భారీ విజయ ర్యాలీ






**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 15, ప్రజా జ్యోతి :**అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వేముల నరేష్ వార్డు సభ్యుడిగా పోటీ చేసి ఘన విజయం సాధించారు. అనంతరం గ్రామపంచాయతీ సభ్యుల ఏకాభిప్రాయంతో ఆయనను ఉప సర్పంచ్‌గా ఎంపిక చేశారు.ఈ గెలుపును పురస్కరించుకొని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెయ్యి మందికి పైగా గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో భారీ విజయ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ జెండాలతో ఊరంతా ఊరేగింపుగా సాగిన ఈ ర్యాలీ గ్రామంలో పండుగ వాతావరణాన్ని సృష్టించింది.ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు, గ్రామ ప్రజలకు భోజన వసతులు ఏర్పాటు చేసి ఆతిథ్యం అందించారు. గెలుపు ఆనందంలో భాగంగా గ్రామ ప్రజలు పూలవర్షం కురిపిస్తూ తమ మద్దతును చాటారు.ఈ సందర్భంగా వేముల నరేష్ మాట్లాడుతూ, "ప్రజలే నా బలం…ప్రజల వద్దకే పాలన నా విధానం. నా గెలుపుకు కారణమైన ప్రతి ఒక్క గ్రామవాసికి హృదయపూర్వక కృతజ్ఞతలు. గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అహర్నిశలు శ్రమిస్తాను" అని తెలిపారు.గ్రామాన్ని అన్ని రంగాల్లో ముం దుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని, గ్రామాభివృద్ధితో పాటు నిత్యం ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరిస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సున్నం నాగభూషణం, వేముల రమణ, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. పెద్దిరెడ్డిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ విజయంతో ఉత్సాహ వాతావరణం నెలకొంది.

## మహాధర్నాలో పాల్గొన్న మడత





**ఇల్లందు, డిసెంబర్ 15, ప్రజాజ్యోతి:**బీసీల రిజర్వేషన్ల సాధనలో భాగంగా రాష్ట్ర జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం చలో ఢిల్లీ జంతర్ మంతర్ లో బీసీ ల మహా ధర్నాలో ఉన్నందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పాల్గొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర లతో మూడు రాష్ట్రాల సధస్సులో హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకులు కుం తీయా, మరియు తెలంగాణ ముఖ్య నాయకులు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పాటుగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీల దిగ్గజం ఎంపీ హనుమంతరావు, ఎంపీ మల్లు రవి, బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, సిపిఐ జాతీయ నాయకులు నారాయణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, నుంచి కూడా సీనియర్ నాయకులు సైతం భాగస్వామ్యం కావడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు సముచిత స్థానం కల్పించాలన్నారు.బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమని, దీనికోసం బీసీలంతా ఒకే తాటి పైకి రావాలని కోరారు. నేడు పార్లమెంట్ లో ఎంపీలను కలిసి బీసీల రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ప్రకటించే విధంగా వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు- సిఐ



**టేకులపల్లి,డిసెంబర్15, ప్రజాజ్యోతి:**ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ ఆలకుంట రాజేందర్ అన్నారు. సోమవారం మండలంలోని పాత తడికలపూడిలో పలు పార్టీల రాజకీయ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని,ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందు జాగ్రత్తలు వహించాలని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. బెల్ట్ షాపులు కొనసాగిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. ఎన్నికల నియామవాళికి కట్టుబడి ఉండాలని,ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు.సమస్య ఆత్మక అంశాలపై పోలీసు నిఘా ఉంచారని,అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు, మద్యం వంటి వాటితో పట్టు బడితే చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పలు పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య చికిత్సల కోసం వసుధ ఆర్థిక చేయూత



**భద్రాచలం డిసెంబర్ 15,ప్రజాజ్యోతి :** అనారోగ్యంతో వైద్య చికిత్సలు పొందుతున్న వారికి వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూత అందజేసింది. బూర్గంపాడు మండలం గౌతమీపురం కు చెందిన హుస్సేన్ బి, భద్రాచలం కు చెందిన వెంకటేశ్వర్లు తమకు వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంతెన వెంకట రామరాజును అభ్యర్థించారు. ఈ క్రమంలో సానుకూలంగా స్పందించిన ఆయన వారు ఇరువురికి ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజును కోరారు. ఈ నేపథ్యంలో బూర్గంపాడు మండలం గౌతమిపురంకు చెందిన హుస్సేన్ బి కి పదివేల రూపాయలను భద్రాచలంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య చేతుల మీదుగా అందజేశారు. అలాగే భద్రాచలం కు చెందిన వెంకటేశ్వర్లు కు వైద్య చికిత్స కోసం ఆయన సతీమణి నాగలక్ష్మి కి రూ 5000 భద్రాద్రి దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. రవీంద్రనాథ్ అందజేశారు.

## రామాలయంలో సుదర్శన హోమం

- **జానకీసదనం నిర్మాణంకు రూ.12 లక్షలు అందజేసిన భక్తుడు**
- **తెప్పోత్సవం ర్యాంపు నిర్మాణంకు ప్రాంతాన్ని ఎంపిక చేసిన అధికారులు**





**భద్రాచలం, డిసెంబర్ 15,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి సోమవారం చిత్తా నక్షత్రం సందర్భంగా యాగశాలలో సుదర్శన హోమం నిర్వహించారు. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, సుదర్శనునికి ప్రత్యేక పూజలు, యాగం నిర్వహించారు. అలాగే స్వామివారు ముత్తంగి అలంకారంలో దర్శనమివ్వడంతో పాటు నిత్యకల్యాణ వేదికలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. అదేవిధంగా ముక్కోటి అధ్యయనోత్సవాల్లో భాగంగా ఈ నెల 29న జరిగే తెప్పోత్సవంకు సంబంధించి గోదావరి నది ఒడ్డున కర చెక్కలతో తాత్కాలిక ర్యాంపు నిర్మాణం కోసం స్థలాన్ని దేవస్థానం, నీటిపారుదల శాఖ అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి ఎంపిక చేశారు.

# తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికల వివరాలను ప్రకటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 15 ప్రజా జ్యోతి**

తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో మొత్తం 156 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, జూలూరుపాడు గ్రామపంచాయతీకి సంబంధించిన కోర్టు కేసు పెండింగ్‌లో ఉన్న కారణంగా ఆ గ్రామపంచాయతీకి ఎన్నికల నోటిఫికేషన్ ఇంకా వెలువడలేదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం సర్పంచ్ స్థానాలలో 10 స్థానాలు ఏకగ్రీవంగా ఖరారు అయ్యాయని, మిగిలిన 145 సర్పంచ్ స్థానాలకు ఈ నెల 17వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.




తుది విడతలో మొత్తం 1,330 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా, వాటిలో 256 వార్డు స్థానాలు ఏకగ్రీవంగా నిర్ణయించబడ్డాయ నీ, ఆళ్లపల్లి మండలం అడవి రామవరం, గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటవ వార్డు స్థానానికి నామినేషన్ తిరస్కరించబడినందున అభ్యర్థులు లేని కారణంగా, మూడవ వార్డు , ఇల్లందు మండలం బోయ తండా ఆరో వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 1,071 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. తుది విడతలో 1,75,074 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించనున్నార నీ తెలిపారు ,ఇందులో 85,712 మంది పురుషులు, 89,359 మంది మహిళలు, 3 మంది ఇతరులు ఉన్నార న్నారు ,ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 1,258 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియను ప్రశాంత, వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించడమే కాకుండా, భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయడం జరిగిందన్నారు, కలెక్టర్ ఓటర్లందరినీ తమ ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములవ్వాలని కోరారు.

## ఆటోడ్రైవర్ కుమారుడి నుంచి జాతీయ శాస్త్రవేత్తగా ఎదిగిన యువ ప్రతిభ

- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గర్వకారణంగా డా. కృష్ణ వంశీ గండూరి.**

**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 15(ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం నెహూరు నగర్ జి కాలనీకి చెందిన డా.కృష్ణ వంశీ గండూరి అసాధారణ ప్రతిభతో జాతీయ–అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతూ జిల్లాకు గర్వకారణంగా నిలుస్తున్నారు. ఆటోడ్రైవర్ కుమారుడిగా సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన, డిసెంబర్ 10, 2025న స్వార్మ్ రోబోటిక్స్ లో పీహెచ్ డీ పూర్తి చేసి, తక్కువ వయసులోనే శాస్త్రవేత్తగా విశేష విజయాలు సాధించారు.పాల్వంచ గురుకులంలో ప్రాథమిక విద్యను పూర్తి చేసిన డా.కృష్ణ వంశీ,ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ విద్యనే ఆయుధంగా చేసుకుని ముందుకు సాగారు.గురుకులంలో అలవడిన క్రమశిక్షణ,కష్టపడే స్వభావం,పట్టుదల ఆయన పరిశోధనా జీవితానికి బలమైన పునాది అయ్యాయి.స్వార్మ్ రోబోటిక్స్ ,కృత్రిమ మేధస్సు (ఏఐ),ఆటోనమస్ డ్రోన్ టెక్నాలజీల్లో లోతైన పరిశోధనలు చేసిన ఆయన, బహు–రోబోట్ల సమన్వయం,ఫార్మేషన్ కంట్రోల్ ,పాత్ ప్లానింగ్ ,స్వయం నిర్ణయ సామర్థ్యాలపై వినూత్న పరిశోధన చేశారు.ఈ పరిశోధనలు వ్యవసాయం, ఫైర్ ఫైటింగ్ ,విపత్తు నిర్వహణ,బోర్ వెల్ రిస్క్యూ వంటి అత్యవసర రంగాల్లో కీలకంగా ఉపయోగపడుతున్నాయి.

**ఇప్పటివరకు...** 6 అంతర్జాతీయ జర్నల్ వ్యాసాలు,5 అంతర్జాతీయ కాన్ఫరెన్స్ పేపర్లు (దుబాయ్ సహా పలు దేశాల్లో),15 పేటెంట్లు ప్రచురించి అరుదైన రికార్డు నెలకొల్పారు. ఇవి భారతదేశ సాంకేతిక స్వావలంబనకు దోహదపడే ఆవిష్కరణలుగా నిలుస్తున్నాయి.ఈ విశిష్ట కృషికి గాను మహీంద్రా గ్రూప్ చైర్మన్ శ్రీ ఆనంద్ మహీంద్రా,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల ప్రశంసలు అందుకోవడం ఆయన ప్రయాణానికి మరింత గౌరవాన్ని తీసుకొచ్చింది.ఆటోడ్రైవర్ కుమారుడిగా ప్రారంభమైన ఈ ప్రయాణం,పట్టుదల,కష్టపడి చదివే తత్వం,విద్యపై నమ్మకం ఉంటే ఏ స్థాయికైనా చేరుకోవచ్చని నేటి యువతకు స్పష్టమైన సందేశం ఇస్తోంది. డా.కృష్ణ వంశీ గండూరి నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకే కాదు,తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తున్నారు.





## పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా విద్యార్థులను సిద్ధం చేయాలి

- **భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్**



**భద్రాచలం, డిసెంబర్ 15,ప్రజాజ్యోతి :** గిరిజన విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్ష లకు సిద్ధమయ్యేలా సంబంధిత ప్రిన్సిపాళ్లు, లెక్చరర్లు చొరవ చూపాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. సోమవారం తన చాంబర్‌లో సోమవారం నాడు తన చాంబర్లో ఖమ్మం గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులకు గ్రూప్స్, మెయిన్స్ సంబంధించిన కోచింగ్ పుస్తకాలను కొనుగోలు చేయడానికి రూ.45 వేల చెక్కును అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల ఖమ్మంలోని గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలను సందర్శించినప్పుడు కళాశాల విద్యార్థులు నీట్, ఐఐటీ–జీఈఈ మెయిన్స్, క్లాట్, హోటల్ మేనేజ్‌మెంటు ప్రవేశ పరీక్షలతో సహా వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి రిఫరెన్స్ పుస్తకాల కోసం అభ్యర్థించారని అన్నారు. పోటీపరీక్షలకే కా కుండా, విద్యార్థులలో నైపుణ్యాలు, ప్రతిభా పాటవాలు, వివిధ రకాల పెయింటిం గ్ చిత్రాలలో నైపుణ్యం తెచ్చుకునేలా అవగాహన కల్పించి క్రమశిక్షణతో కూడిన అధ్యయన పద్ధతులను అవలంబించేలా సంబంధిత లెక్చరర్లు వారిలో స్ఫూర్తి నింపుతూ ఉండాలని అలాగే కెరిర్ గైడెన్స్ కు సంబంధించిన అంశాలు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను పిలిపించి వారి చేత విద్యార్థులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకోవాలని, అలాగే విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు విద్యార్థులు వారి విద్యా మరియు కెరీర్ లక్ష్యాలలో రాణించడానికి అవసరమైన మద్దతును ప్రిన్సిపాల్ లెక్చరర్లు అందిస్తున్నందున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రజిని తదితరులు పాల్గొన్నారు.